'స్వచ్ఛదనం - పచ్చదనం'తో ప్రయోజనం లేదు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 14 : ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం – పచ్చదనం' తో ప్రజలకు ప్రయోజనం కలుగలేదని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కొత్తూరు మల్లేశ్ విమర్శించారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగకరంగా కార్యక్రమాలు చేపట్టడం లేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ఐదురోజులు మా త్రమే 'స్వచ్ఛదనం – పచ్చదనం' నిర్వహించడం ఎవరికి ఉపయోగకం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలకు మంచి చేయాలనుకుంటే బస్తీలు, కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఉపయోగకరంగా ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్

రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ మైదానాన్ని ఉపయోగకరంగా ఉండేలా వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. గ్రౌండ్‌ను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పోలీస్ ఉద్యోగాలకే కాకుండా ఇతర క్రీడల్లో రాణించేందుకు మైదానంలో ఏర్పాట్లు చేస్తామన్నారు.

- వెంగళరావు నగర్



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, రవీందర్‌రెడ్డి

రానున్నది బీఆర్ఎస్ పార్టీయే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బండ్లగూడ, ఆగస్టు 14 : తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ పార్టీయే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు రావులకోళ్ల నాగరాజు, రవీందర్ రెడ్డి సబితాఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్‌రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బండ్లగూడలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు నాయకులు వివరించాలన్నారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటామని, ఎప్పుడు ఎలాంటి సమయంలో అయిన ఫోన్ చేయవచ్చన్నారు. ఎక్కడికక్కడ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

నిబంధనల మేరకే విగ్రహాలు ఏర్పాటు చేయాలి

నిబంధనల మేరకే గణేశ్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీటీ నగర్‌లో గణేశ్ నవరాత్రోత్సవాల ఏర్పాట్లపై ఎన్‌బీటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నవరాత్రోత్సవాలు, ఊరేగింపు సందర్భంగా భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కె.ఎమ్.రాఘవేంద్ర, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. - వెంగళరావు నగర్

లైంగికదాడి ఘటనకు నిరసనలు..

వెంగళరావు నగర్, ఆగస్టు14 : కోల్‌కతాలో జరిగిన లైంగికదాడి ఘటనకు నిరసనగా బుధవారం శ్రీరాంనగర్ యూపీహెచ్‌సీ, యూసీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఓపీ సేవలు నిలిపివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రమారాణి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ దీప్తిశ్రీ, డాక్టర్ రాజేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలను పెంచుకోవాలని, వాటిని సంరక్షించాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు అంజలి గార్డెన్స్‌లో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతిమల్లేశ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కో –ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, నాయకులు కిరణ్ కుమార్, కాలనీ కమిటీ సభ్యులు పి.ఎస్.ఎస్.మూర్తి, వైకుంఠచారి, కాశీనాథ్‌శాస్త్రి, శివరాం ప్రసాద్, అనిత, రాజశేఖర్ పాల్గొన్నారు.

- మణికొండ

రోడ్డును ఆక్రమించడంతో.. ఇబ్బందులు

మణికొండ, ఆగస్టు 14 : రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ప్రజలు, వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారని వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ప్రతీ బుధవారం సమస్య ఏర్పడుతుందని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి విన్నవించామన్నారు. బుధవారం ట్రాఫిక్ పోలీసులు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మణికొండ మున్సిపాలిటీ సెక్రటేరియట్ కాలనీ తిరుమల హిల్స్ గోల్డెన్ టెంపుల్ కూడలి వద్ద ప్రతి బుధవారం తై బజార్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. చిరువ్యాపారులు రోడ్డును ఆక్రమించడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ట్రాఫిక్ పోలీసులు మున్సిపల్ అధికారులు, తై బజార్ వారితో మాట్లాడి పరిష్కార మార్గం చూపించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డును ఆక్రమించి కాకుండా వ్యాపారాలు కొనసాగించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని వ్యాపారులకు సూచించారన్నారు. కార్యక్రమంలో ట్రస్టీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించి వ్యాపారులు చేస్తున్న వారితో మాట్లాడుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్, వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

విదేశీ పర్యటన ముగించుకోని సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ (శంషాబాద్) ఎయిర్‌పోర్టుకు బుధవారం చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపీ మల్లు రవి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో శంషాబాద్ పట్టణం మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. విదేశాల్లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు కోట్లాది రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారని తెలిపారు.

- శంషాబాద్ రూరల్

మిమిక్రీ శ్రీనివాస్ .. ప్రపంచ రికార్డు

సర్టిఫికెట్‌ను అందుకుంటున్న శ్రీనివాస్

హిమాయత్‌నగర్,ఆగస్టు14 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం నారాయణగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో మిమిక్రీ శ్రీనివాస్ 9 నిమిషాల 35 సెకండ్లలో 78 రకాల ధ్వనులు పూర్తిచేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు.15 నిమిషాల్లో 78 రకాల ధ్వనులను పూర్తి చేయాల్సి ఉండగా తక్కువ సమయానికే లక్ష్యాన్ని చేరుకున్నారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో – ఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ రికార్డ్స్ జ్ఞాపిక, సర్టిఫికెట్ అందుకున్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు అమృత రెడ్డి, జగదీశ్ చంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

పతకాలు సాధించిన మహవీర్ ఉషా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 14: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మైలార్‌దేవ్‌పల్లిలోని మహవీర్ ఉషా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ మామిళ్ల సంతోష్ యాదవ్ అన్నారు. అమెర్యూర్ ఉషా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ ఉషా అసోసియేషన్ అంబర్‌పేట్‌లోని ఇండోర్ స్టేడియంలో చాంపియన్ షిప్ – 2024 పోటీలను నిర్వహించింది. పోటీల్లో బంగారు పతకాన్ని పి.పియూష్, సిల్వర్ మెడల్స్ ఎస్.హర్ష వర్ధన్ రెడ్డి, జి.జయవర్ధన్ రెడ్డి, డి.అనన్య, ఏ.యశశ్వి, బ్రాంజ్ మెడల్స్ ఉదిత్ కుమార్, రితీష్ యాదవ్, దేవాన్ష్ యాదవ్, ఏ.హర్షిత్, వి.సంగమేశ్ సాధించారు. బుధవారం అకాడామీలో ఎం.కృష్ణ యాదవ్, పి.వెంకటేశం ఆధ్వర్యంలో పతకాలు సాధించిన విద్యార్థులు, కోచ్ మామిళ్ల సంతోష్ యాదవ్‌ను సన్మానించారు.

ప్రతిఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలి

మైలార్‌దేవ్‌పల్లి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, విద్యార్థులు.

శంషాబాద్ పట్టణంలో తిరంగా యాత్రలో పాల్గొన్న నాయకులు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 14 : శంషాబాద్ పట్టణంలో బుధవారం తిరంగా యాత్ర నిర్వహించారు. యాత్రకు ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి విచ్చేశారు. తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని, దేశం ఐక్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని పని చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బుక్క వేణు గోపాల్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదేశ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు బుక్క ప్రవీణ్ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్ధులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ : ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని హిమాయత్‌నగర్ డివిజన్ బీజేపీ నాయకులు వెంకటేశ్, రామస్వామి ప్రజలకు పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా బుధవారం బషీర్‌బాగ్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమంలో అనేక మంది దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, దేశభక్తి, మహనీయుల త్యాగాలు, జాతీయ వాదాన్ని యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఖైరతాబాద్ : నెక్లెస్‌రోడ్‌లోని పీవీ విగ్రహం వద్ద ఎన్‌సీసీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

దేశభక్తిని చాటాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 14 : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేశ్ రెడ్డి జాతీయ జెండాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆగస్టు 15 న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. దేశభక్తిని చాటుతూ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్.అనిత, వినోద్‌కుమార్, భారతి, పార్వతి, చంద్రకళ, అనిత, మాధవి పాల్గొన్నారు.

బషీర్‌బాగ్‌లో ర్యాలీ చేస్తున్న నాయకులు

పాలనా వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు..

వెంగళరావు నగర్, ఆగస్టు14 : యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయి సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం సింహాసనోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే పాలనా వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రెసిడెంట్ భవానీ శంకర్ తెలిపారు. గత నెలలో నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు పదవులు కేటాయించి బాధ్యతలు అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల చైర్‌పర్సన్ శిరీష శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జయంతి వెంకట రామన్, హెచ్ఎం ఉషా మీనాక్షి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీసాయి సరస్వతీ విద్యానికేతన్‌లో సింహాసనోత్సవం పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బయోచార్‌తో ఐదింతల పంట దిగుబడి

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ది ప్రొగ్రెసీవ్ బయోచార్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సాయిభాస్కర్ రెడ్డి

ఖైరతాబాద్, ఆగస్టు 14 : బయోచార్ మిశ్రమం ద్వారా ఐదింతలు పంట దిగుబడి సాధించవచ్చని ది ప్రొగ్రెసీవ్ బయోచార్ సొసైటీ అభయమిస్తున్నది. వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తల సహకారంతో 'బయోచార్' మిశ్రమాన్ని తయారు చేసి రైతులకు ఉచితంగా అందజేస్తున్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. సాయిభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. వరి కోసిన తర్వాత భూమి పొరల నుంచి తీసిన మట్టితో బయోచార్ మిశ్రమాన్ని రూపొందిస్తారని, యూరియా వేయకుండానే ఈ మిశ్రమాన్ని వేస్తే దిగుబడి పెరుగుతుందని నిరూపణ అయిందన్నారు. త్వరలోనే రైతాంగానికి ఈ మిశ్రమ విశిష్టతపై సెమినార్, వర్క్‌షాప్స్, అవగాహన కల్పిస్తామని తెలిపారు. 17న నిమ్స్‌మేలో ఉదయం ఉదయం 10 సాయంత్రం 6 గంటల వరకు జాతీయస్థాయి సదస్సు జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ములుగు హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నీరజ ప్రభాకర్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల హాజరవుతున్నారన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ ఆర్‌కే మెహతా, కార్యదర్శి ఎస్‌కె గుప్తా పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో క్రిమిలేయర్ అవసరం లేదు

మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

ఖైరతాబాద్, ఆగస్టు 14 : ఎస్సీ వర్గీకరణలో క్రిమిలేయర్ అవసరం లేదని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. తెలంగాణ మాదిగ దండోరా ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్సీల లెక్కలు తేలాలని, రాష్ట్రంలో 18 శాతం వరకు ఉన్నారన్నారు. రిజర్వేషన్లు సైతం 15 నుంచి 18 శాతానికి పెంచాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. వర్గీకరణ విషయంలో మాల, మాదిగ, లంబాడీ, కోయ, గోండు వర్గాలతో పాటు విద్యార్థి, మేధావులతో చర్చలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, మాజీ మంత్రి చంద్రశేఖర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సారంపల్లి మల్లారెడ్డి, మేరి మాదిగ పాల్గొన్నారు.

క్షత్రియులకు ప్రత్యేక కార్పొరేషన్‌తోనే న్యాయం

మాట్లాడుతున్న నాగరాజు

ఖైరతాబాద్, ఆగస్టు 14 : క్షత్రియ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ద్వారానే న్యాయం జరుగుతుందని క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పి. నాగరాజు అన్నారు. బుధవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిని తమ ప్రతినిధి బృందం కలిస్తే అల్లూరి సీతారామరాజు పేరిట క్షత్రియ భవనం, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కృతజ్ఞతగా 18న గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో వెంకటేశ్వర రాజు, భూపతి రాజు, రాజేంద్ర రాజు, జగపతిరాజు, మూర్తి రాజు పాల్గొన్నారు.